Regd. No.
H. ND. 18
సంపుటి: 56
సంచిక: 43

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

25-10-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# అసంతృప్తి వాదులకు వెంకటేశ్వరరావు నాయకత్వం?

కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా వలెనే ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్. టి. రామారావు కుటుంబంకూడా రాజకీయ కలహాలకు నిలయమైపోతూంది. ప్రజాస్వామ్య విధానాలు, వాటి సాంప్రదాయాలను త్రోసిరాజని వ్యక్తిగత ఆరాధనాతత్వంతో, ఎన్. టి. రామారావు రాష్ట్ర రాజకీయాలను తన 'కుటుంబ విషయం' గా పరిగణిస్తుండటంవలెనే ఈ దుస్థితి ఏర్పడింది. ఈరోజు తెలుగుదేశంపార్టీ, ఎన్.టి.ఆర్ కుటుంబం- రెండూ వేర్వేరుకావు; ఒకదానిలో ఒకటి అంతర్భాగమే. అధికారపార్టీ కేంద్ర కార్యాలయంగా వున్న గండిపేట టూరి భవనాలుకూడా ఆయన కుమారుని వ్యక్తిగత ఆస్తిగా పేర్కొనబడుతున్నాయి.

కుటుంబంలో రాజకీయం ఎప్పుడు మిళితమైందో, నాటినుంచే కీచులాటలు కలహాలు వుండితీరుతాయి. ఇప్పుడు జరుగుతున్నదదే.

ఎన్. టి. ఆర్. ఇద్దరల్లుళ్ళమధ్య ఎంతోకాలంగా మనసుల్లో గూడుకట్టుకుని వుండిన కలహాలు, ఇటీవలికాలంలో పతాకస్థాయికి చేరుకున్నాయని స్పష్టంగా కనిపిస్తూంది. రాజకీయాలలో తలపండిన చంద్రబాబునాయుడు, తెరవెనుకనేవుండి కూడా, క్రమేపీ ప్రభుత్వ మంత్రాంగంపై మంచిపట్టు సాధించాడు; తిరుగులేని అధికారం చేపట్టుకున్నాడు; అయితే మామగారు అధికారపీఠమధిష్టించినప్పటివరకు రాజకీయమంటే ఏమిటో ఎరుగని డాక్టర్ వెంకటేశ్వరరావు ఈ పరుగుపందెంలో బాగా వెనుకబడిపోయారు.

మొదటినుంచి ఆయనకు మంత్రిత్వంపై మోజు. దాన్ని నెరవేరకుండా చేయడానికి చంద్రబాబు ఎప్పటికప్పుడు చక్రం అడ్డువేయడంతో ఇద్దరిమధ్య వైషమ్యాలు రాజుకున్నాయి.

ఈ విషయమై ఎన్. టి. ఆర్. కుటుంబంలో కూడా ఏకాభిప్రాయంలేదు. అభిప్రాయభేదం వారిమధ్యకూడా ఎడబాటు పెంచినట్లుంది. ఫలితంగా ఇప్పుడు వారి కుటుంబం రెండు యుద్ధశిబిరాలుగా చీలిపోయినట్లుందని పరిశీలకులు చెబుతున్నారు. వెంకటేశ్వరరావు, జయకృష్ణ, వారి సతీమణులు ఒక వర్గమట; తక్కినవారంతా ఒకటి.

## కుటుంబ కార్యాలకు ఎగబ్రాకిన స్పర్థలు

ఈ ఎడబాటు ఎంతదూరం పోయిందంటే, జయకృష్ణ ప్రస్తుతం ఎన్టిఆర్ ఇంటినుంచి బయటకువచ్చేసి, థియేటర్‌లోని ఆఫీసుగదిలోనే కాపురం పెట్టాడట. తండ్రిపిల్చినా, పోవడంలేదట. ఇంకొక ప్రక్క వెంకటేశ్వరరావు, చంద్రబాబు ముఖాముఖికూడా చూసుకోవడంలేదంటారు. ఇటీవల వెంకటేశ్వరరావు కుమార్తె బారసాలనాడు, ఆయన కుటుంబసభ్యు తక్కినవారందరికీ ఆహ్వానాలు పెట్టారు: ఎన్. టి. ఆర్. సతీమణి బసవతారకం వర్ధంతిరోజు జయకృష్ణ, వెంకటేశ్వరరావు గైర్‌హాజరైనారట. ఎన్ టి ఆర్ స్వయంగాపిల్చి, ఆరాత్రికి తనఇంటిలోనే కుటుంబ సభ్యులందరినీ సమావేశపరచి, రాజీచేయడానికి యత్నించారని, అది విఫలమైందని చెప్తున్నారు.

ఇదిట్లావుంటే, బంజారాహిల్స్ 10 నంబరు రోడ్డులోని వెంకటేశ్వరరావు ఇల్లు నాదెండ్ల మంత్రివర్గంలోని మాజీమంత్రు

—కొనవ 7 వ పేజీలో

**నాదెండ్ల నాటి మంత్రులకు సైతం ఆశ్రయం లభిస్తున్నదా?**

## నెల్లూరీయుల సేవలో ముచ్చటగా మూడేళ్ళు

సింహపురీయులకు మధురమైన మధువేకాదు
మర్యాదతోకూడిన సేవలు అందించడంలోకూడా
అందరి మన్ననలూ అందుకొని

ముచ్చటగా

### మూడవ వార్షికోత్సవం

27-10-1985 తేది
జరుపుకొంటున్నాం.

మా అభివృద్ధికి మీ ఆశీర్వాదాలే బలం
అందుకే అందరికీ వందనాలు చెప్తున్నాం.

BlueFox

### బ్లూ ఫాక్స్

బార్ అండ్ రెస్టారెంట్
మద్రాసు బస్టాండు-నెల్లూరు ఫోన్ 8144

ఆనాటి మరికొన్ని నాటకాలు-పాత్రలు-నటులు

# కబీరుగా ఘంటసాల-సుబ్బిశెట్టిగా కాశీచెంచు

నెల్లూరు నటులలో కొంతమంది చాల అరుదైనట్లు కొన్ని వేషాలు వేశారు. వక్కలరెడ్డి రామచంద్రారెడ్డి గారికి అల్లూరువారి. ఆయన కబీరువేస్తే చూసి తరించేవారు: ఆ అదృష్టం ఎదో ట్లు చాలమందికి దొరకలేదు గాని ఘంటసాల రాధాకృష్ణయ్య కబీరుపాత్రకూడా వచ్చి ఆకర్షించింది. స్టోన్‌హౌస్ పేటలో ఘంటసాలవారిది ఒక పెద్ద కుటుంబం. అలాంటి పెద్ద కుటుంబం లోపల ఎన్ని కళలు దాగుంటాయో మనకు తెలియదు బయటికి మాత్రం మహాగోష్యం. సుబ్బరామయ్య, రాధాకృష్ణయ్య, బలరామయ్య లేదా వ్య నటులు. వీళ్లందరు నటులే. పాటపాడేవారే పెద్ద సోదరుడు పెద్దన్నయ్యమాత్రమే: సాధారణంగా పెద్దకొడుకులే, ప్రస్తుత కచేరీలకు మిగిలిపోయిందనుకుంటా, వల్లె దలతగ అనుకుంటా. రామలింగారిని వదిలేయండి: ధర్మరాజు, భృకరాప్తులు బలరాముడు, దాసాసికో, ఎక్కువ ఎరిమిచ్చి, బోధిస్తుంది.

రాధాకృష్ణయ్య కబీరువేషానికే వన్నె తెచ్చిపెట్టింది. ఆయన బొడుగు పెట్టుకొని టోపి, గడ్డం, పెద్ద గోచి యిడి వేసేగాను. కళ్ళెపాత్రకోసు) నేను గారి నేను ముందేచెప్పినట్లు రెండు కను బొమ్మలు కలిసేటట్లు మేకప్ వెంకట సుబ్బయ్య దగ్గర చేయించుగొని చేతిలో వక్కలు పెట్టుకునే కప్పట పెట్టుగొని. స్టేజికి రాకుండానే 'కహో' అని గుక్కతిప్పకుండా ఒక పదివిమి

> **నా నెల్లూరు జ్ఞాపకాలు**
>
> ప్రొఫెసర్
> కండాడి శేషాద్రి

షాలు శేఖలు తూగిపోయేటట్లు రాగం తీసిన తర్వాత ఖాదర్ పే హాకవం రాం రాం రాం' అని స్టేజిలోకి ప్రవేశిస్తాడు. పోలిటికా విశ్వాసం: ప్రేక్షకులు జయ్ కయ్ అని అనరు. మెల్లగా స్టేజిలోకి నడుస్తూ,

'హోంకే తుమియా భగాకే కుషిహై హోంకేబోనో —' అని కాలయుత్తం ఆ రామదాసు (గోవన్న) భక్తబృంద (అన్నలకే ఆ బృందం రామదాసు వేష గాడి పద్యం 'భద్రాద్రి రఘురామ భజ నకు జనమంద బంధుమిత్రుల యజ్ఞ బదరునేం—' వినవచ్చుండి) అందరి తేవ ఓరకన్నుతో చూస్తూ పాడేస్తాడు. దానికి ఒన్స్‌మోరు గిన్స్‌మోరులు లేవు ఒక్కసారి గుక్కపెట్టి 'కహో' పాడి తర్వాత మళ్ళీ మాట్లాడకూడదు. రామదాసు వేషం వేసినవారు బైలుపీఠంతో ఎంత గుండెబెదర బాదుంది, అరిచి ఆవేశంతో దీక్షమ్మతు చేయిస్తి చింతాకు పతకా యి రామచంద్రా.... అని పాడుతూ రాముడివారిని తిట్టి, ఎంత చేసినా, ఆ "కహో" "కుదచ్చే కథలాలక్వయువా వారికి వచ్చునికావు, అదంతే. అసైలు సీను కానీనే తంగుల వెంకటసుబ్బయ్య అహ్మద్ అనే కామిక్ వేషం వేస్కొని దాంటితిరిలో దార్తిలాడుతాడు. దానికి మరం కథలాలద్వయులు,

"రావెనావె మాహూతంగు చేస్తాను నే" "భోతకోత బేకూపా పానసాటిమాటలే" అని ఒక డ్యూయట్ పాడుతాడు, "పిలం

—రొకవ 8వ పేజీలో

## పినాకినీ తీరం

### జిల్లాకాంగ్రెస్ కార్యవర్గం

ఎట్టకేలకు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి ఎట్టకేలకు జిల్లాకాంగ్రెస్ కార్యవర్గాన్ని ప్రకటించారు. 'తెలుగునాడు' స్థానంలో ప్రతిష్ఠాంను క్రింద వంతకం వున్నట్లు, కార్యవర్గం జాబితా రెండు పేజీల్లో approved అని వ్రాసి పి సి సి అధ్యక్షులు వారి సంతకం పెట్టబడి, దాని క్రింద పి సి సి ఆమ్మద్రకూడా వుంది. అంతే మధ్యలో కొట్టివేతలు తీసివేతలు లేవి వికార్పయిన జాబితా అన్నమాట!

జాబితాను అసాంతం పరిశీలిస్తే, నాటోటివారికి తెలిసినసేర్లకంటె తెలియనివే ఎక్కువకొంది; అందరిని సంతృప్తి పరచడానికి, రాను సంతృప్తి పడడానికి, అన్ని తాలూకాలకు ప్రాతినిధ్యం కల్పించడానికి శ్రీ సుబ్బారెడ్డి తీసుకోవలసివచ్చిన శ్రమకు మూడున్నర మాసాల ఆలస్యం ఒక ఆలస్యమేకాదని పిస్తుంది.

ఏవర్గంపాలు ఎంత, ఏనాయకుని భాగం ఎంత. ఏతాలూకా ప్రాతినిధ్యం ఎంతఅనేది లెక్కగట్టడం నాకు సాధ్యం కాలేదు: తెలిసినవారినుండి తెలుసుకోవాలికి మరోమూడునెలలైనా పట్టేటట్టుంది. వాస్తవ పాదాన్యం కార్యాలింపైనది; అందువల్ల నాకు తెలిసినంతవరకు వాయిదావేయకుండా పాఠకులకు నివేదిస్తున్నాను.

అధ్యక్ష ఉపాధ్యక్షులు, అధ్యక్షుల ప్రధాన కార్యదర్శులు, ఒక కోశాధికారి, ఇద్దరు ఆర్గనైజింగ్ సెక్రటరీలు, మున్నదియేడుమంది కార్యవర్గ సభ్యులు. మొత్తం 63 మంది: ఏడువందల్క ఎత్తురాతంగా వుంటుందనుకుంటే పెద్ద రెంటలో కలిసి 63 అయినారు, ఎవరికి కూడా కొందరికి అసేవటియుసైనలంటే; కాని అది కొందరి లెక్కనంతే: అదృష్టవాలి సుబ్బారెడ్డిగారే కావచ్చు, లేక ఈ జాబితాద్వారా ప్రథమంగా పేరు వింటున్న ఈఅర్థసంతలో మరెవరైనాకావచ్చు. మరదాను-ఈ 63 మంది కాక ప్రస్తుతానికి పలుగురు ఎం. ఎల్. ఏ. లు మూడు తెగలతో మాటలందరూ ప్రత్యేకాహ్వానితులట. ఈ మాటం పరిగణనమాత్రం 1987 నుండి వర్తిస్తుందో, లేక 1978 నుండి వరిమితమో తెలియదు. ఏమైతేనేమి ప్రేక్షకం కొరత లేకుండా, ప్రస్తుతం పూర్తికావస్తున్న జి.కాం. భవనం హాలు కార్యవర్గసభ్యులతోనే కిటకిటలాడబోతుంది.

నాయకులుగానవేలంది, వ్యక్తులుగా వనండి తీసుకుంటే జనార్ధనరెడ్డికే పెద్ద భాగమనిపిస్తుంది: ఈ 63 లో ఆయన అనుయాయులు కనీసం నలభైమంది మంది ఉన్నారై అవి ప్రాంతంవకరు; అంతే సగం మంది జనార్ధనీయులే నవారి. ఇట్లా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే "డబుల్ లాయల్టీస్" కలిగిన పెద్దలు కొందరున్నారు; పరీక్ష సమయం వచ్చినప్పుడు వారు ఎటు మొగ్గు

—రొకవ 10వ పేజీలో




# శ్రద్ధాంజలి

ఎస్. కె ఆర్ గవర్నమెంటు ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలను, నన్నపురెడ్డి కృష్ణారెడ్డి గవర్నమెంటు పశువుల వైద్యశాలను గూడూరు పట్టణమునకు ప్రసాదించిన వితరణ దానశీలి. కోవూరు పట్టణములో హైస్కూలు ఎస్. కె. ఆర్. విద్యాలయము నిర్మాణమునకు విరాళములొసగి తోడ్పడిన పుణ్యాత్ముడు విద్యాపటి. అందరిచే మంచివాడనిపించుకొన్న మహా మనీషి

## నన్నపురెడ్డి కృష్ణారెడ్డిగారు

పరమపదించి 30-10-85 తేదికి సంవత్సరంగతించింది.

## ప్రథమ వర్ధంతి సందర్భములో

చిరశాంతిని ప్రసాదించవలని భగవంతుని వేడుకొనుచు వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపము తెలియజేయుచున్నాము.

కోవూరు, గూడూరు పట్టణ పౌరులు,
మేనేజిమెంట్ మరియు స్టాఫ్,
కృష్ణా ఎక్స్‌పోర్ట్సు కంపెనీ
బంధుమిత్రులు

## శుభాకాంక్షలు

నాయుడుపేటలో 26-10-85 తేది ప్రారంభింపబడుతున్న

**లిటిల్ శ్రీనివాస్**

థియేటర్ యజమాని శ్రీ చదలవాడ కృష్ణమూర్తిగారికి

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

**మతీర శ్రీరాములు అండ్ సన్స్**

నాయుడుపేట



నెల్లూరు, శ్రీ సర్వోదయ కాలేజి వ్యవస్థాపకులు, ప్రముఖ రాజకీయ నాయకులు-నెల్లూరు జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు అయిన

**శ్రీ సి. సి. సుబ్బరాయులు శెట్టిగారిని**

సెక్రెటరీ & కరెస్పాండెంటు, సర్వోదయ కాలేజి, నెల్లూరు

**శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సెనేట్ మెంబరుగా**

ప్రభుత్వమువారు నియమించిన సందర్భంగా మా

హార్దిక శుభాకాంక్షలు

**ది కెమిస్టు & డ్రగ్గిస్టు అసోసియేషన్**

| ఆర్. జితేంద్రనాథ్‌రెడ్డి | చిన్ని సుబ్బారావు | వి. వెంకటేశ్వర్లు |
|---|---|---|
| అధ్యక్షులు | కార్యదర్శి | కోశాధికారి |



## శుభాకాంక్షలు



26_10_85 తేది ఉదయం 7-30 గంటలకు

నాయుడుపేట పట్టణానికే తలమానికంగా

విలసిల్లనున్న

# లిటిల్ శ్రీనివాస్

థియేటర్ ప్రారంభింపబడుచున్న శుభసందర్భంలో

థియేటర్ యాజమాన్యం

శ్రీ చదలవాడ కృష్ణమూర్తి

శ్రీ యస్. వి. ప్రసాద్

శ్రీ డి. సి కృష్ణయ్య గార్లకు

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

తిరువత్తూరు రమణయ్య

జనరల్ మర్చంట్

టి. సుబ్బారావు - టి. బాబురావు

కె. శేషయ్య - యస్. కె. అజీజ్

సైండ్లు


# 'కులం పేరుతో నెలకొల్పినా కులమతాలకు అతీతం కావాలి'

నెల్లూరులో బ్రహ్మాండమైన బాలికల హాస్టలు కట్టడానికి విజయదశమిరోజు రెడ్డి జనసంఘం శంకుస్థాపన చేసింది. జిల్లా నేతలందరూ, జిల్లామంత్రి అన్ని ప్రాంతాలకి చెందిన వందలాది రెడ్డికులీనుల సమక్షంలో తలపెట్టిన ఈ మంచి కార్యానికి ప్రారంభోత్సవం జరిగిపోయింది. 22 వ తేది ఉదయం కలెక్టర్ బంగళాసమీపంలో హాస్టల్ భవన నిర్మాణానికి శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి శంకుస్థాపించారు.

సభ 'రెడ్డిజన సమ్మేళనం' వలెనే వుండింది. జిల్లాలో పేరుపొందిన అన్ని ప్రధాన రెడ్డి కుటుంబాల ప్రాతినిధ్యమూ కన్పించింది.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు. కులంపేరుతో ఏర్పాటైన సభలో పాల్గొంటున్నానన్న 'గిల్ట్' కల్గిందేమో, గోపాలరెడ్డిగారు తన ప్రసంగంలో సగభాగాన్ని తమ్ముతాము సమర్థించుకోవడానికే సరిపెట్టారు. జవహర్ భారతి రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి సభలోనే, వారందరిముందే, కులం పేరుతో విద్యాసంస్థ నెలకొల్పడాన్ని విమర్శించారు. పలు చారిత్రక సంఘటనలు కూడా ఉదహరించారాయన.

ఎటూ నామకరణం జరిగిపోయింది కాబట్టి, ఈ సంస్థలో చదివే విద్యార్థినులు కులమతరహిత సమాజం నిర్మాణానికి ఉపకరించే సాధనాలుగా తయారు కావాలని డి ఆర్ ఆకాంక్షపడ్డారు.

విశాఖపట్నం మేయర్ శ్రీ ఎన్ ఎస్ ఎన్ రెడ్డి తమాషాగా మాట్లాడారు. సమాజంలోని అస్తవ్యస్త పరిస్థితులకు రాజకీయ నాయకులే కారణమట, వారి నీచ నైరాశ్యాలట; కులాలు మతాలు. వాటి భేదాలు వుండకూడదట. అయితే వారిలో ఒక్కరూ తాను హిందువునిగా భావించి, గర్వపడాలంట, తలాతోకలేని ప్రసంగం ఎన్ ఎస్ ఎన్ రెడ్డి నోట వినరావడం ఆశ్చర్యం కల్గించింది; అపహాస్యంగానూ వుంటుంది.

### రెడ్డిజన సంఘం బాలికల హాస్టల్‌కు శంకుస్థాపన

ఈ హాస్టల్ నిర్మాణ సంకల్పానికి, దాని ఆచరణకు సూత్రధారి శ్రీ జక్కా వెంకటరామరెడ్డి.

### నెల్లూరు సంగతులు


ఈ హాస్టల్ నిర్మాణానికి 30 లక్షలు అవుతుందని అంచనా. 150 మందికి వసతి కల్పిస్తారు. అధునాతన డైనింగ్‌హాల్, లైబ్రరీ, ఆటపాటలకు సౌకర్యాలు వుంటాయి. శ్రీమతి పులిమి శివానందమ్మ తనయుడు డాక్టర్ మహేష్ కొలిచరాదాగా 4 లక్షల విలువచేసే ఆస్తి ఇచ్చారట; అందుకని దీనికి ఆమె పేరే పెట్టారు. డాక్టర్‌గారి కోరిక ఫలించి త్వరలోనే హాస్టల్ ప్రారంభోత్సవం కూడా జరగాలని ఆకాంక్షిద్దాం!

### తెలుగు యువత కన్వీనర్లు

'తెలుగు యువత' కన్వీనర్లను మండలానికొకరిని నియమించామని జిల్లా కన్వీనరు శ్రీ కంచర్ల విజయ భాస్కర్ తెలిపారు. వారు వీరు–

సుంకర సత్యం (ఉదయగిరి) సోమిరెడ్డి సూర్యనారాయణ (వరికుంటపాడు)

—కొనసా 9 వ పేజీలో


మహికో విత్తనాల విశిష్టతలు:

• వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. • భౌతిక శుద్ధత. • మొలకల అధికశాతం. • శక్తివంతమైన పెరుగుదల. • శిలీంద్ర నాశినులు మరియు క్రిమి కీటక నాశినులతో శుద్ధి చేయబడినవి. • నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరీక్షల తర్వాత సంచాలు చేయబడినవి.

**Quality Seed mahyco® Seed**

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్

# 'మార్క్‌ఫెడ్'లో ఎరువుల కుంభకోణం!

నెల్లూరు 'మార్క్‌ఫెడ్' ఇటీవల వెలుగులోకి వచ్చింది! వార్తలొచ్చాయి. మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వనజాక్షి ఇటీవల ఆకస్మాత్తుగా నెల్లూరుకు వచ్చి తనిఖీ చేయడం, కొంత రికార్డులు కూడా తీసుకుపోవడం జరిగినట్లు చెప్తున్నారు. అప్పుడే జిల్లా మార్కెటింగ్ సొసైటీవారి నుండి కూడా సొసైటీల ద్వారా పంపబడిన ఎరువుల వివరాల స్టేట్‌మెంట్లు వగైరా తీసుకుపోయినట్లు తెలుస్తున్నది. మార్క్‌ఫెడ్ ఎరువుల వ్యవహారంలో జరిగిన కుంభకోణాల వివరాలేమిటో, స్వాహా అయిన మొత్తం ఏమైనా వుందో, వుంటే అది ఎన్ని లక్షలో పూర్తిగా తెలియదు కాని, 1982 నుండి 'మార్క్‌ఫెడ్' జిల్లా మేనేజరుగా వున్న శ్రీ వి. సూర్యనారాయణరెడ్డి మాత్రం అక్కడనుండి బదిలీ చేయబడ్డారు; ఆయన 24 తేది చార్జికూడా ఇచ్చివేసినట్లు తెలుస్తున్నది.

'మార్క్‌ఫెడ్' ఇదివరలో ప్రయివేటు వ్యాపారులకు కూడా ఎరువులిచ్చే అవకాశముండేదట, ఇప్పుడు సహకార సంఘాలతో మాత్రమే లావాదేవీలు జరపాలి. ఆ నిబంధనవల్ల సహకారసంఘం పేరుతోనే, ఆ అధికార్ల ద్వారానే స్వాహా కార్యక్రమం జరిపినట్లుంది. లెక్కపత్రాలు కీలకంగా వుండాలి; కాగితంమీద అంతా సక్రమంగానే జరిగినట్లుండాలి. కాని కాస్త తెలివైనవాళ్ళు లోతుగా చూస్తే

> **సొసైటీల పేరుతో స్వాహా జరిగిందా?**

తాలూకాల సొసైటీలకు ఎరువులు పంపబడ్డాయి. మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వనజాక్షి అప్పుడు ఆ తెరవెనుక కథనంతా బయటకు లాగినట్లుంది. ఆమె పరిశీలనలో దర్యాప్తులో ఏమేమి లోపాలు బయటపడ్డాయో, కుంభకోణాలు, స్వాహాకాండంగాని వాటి పరిమాణమెంతో, దానికి బాధ్యులెవరో ఆమె నివేదికలో వుండాలి. కాని అవి బయట తెలిసే అవకాశంలేదు. ఒక్కటిమాత్రం వాస్తవం. వనజాక్షిగారు యమునికి [illegible] కూడా వెళ్ళే అధికారిణి కాదనిపేరు. అందువల్ల నెల్లూరు 'మార్క్‌ఫెడ్'లో కుంభకోణాలు, స్వాహాలు వుంటే వాటిని ఆమె దాచిపెట్టదని, బాధ్యులను వదలిపెట్టదని మనం నమ్మవచ్చు.

అసలు ఈ కుంభకోణం వ్యవహారమంతా జిల్లా మేనేజరుకు సన్నిహితంగా వుంటూ, రహస్య భాగస్వామ్యంలో వ్యాపారం చేసిన ఒక రెడ్డిగారు బయట పెట్టినట్లు తెలుస్తున్నది. ఈ రెడ్డిగారు మొదట ఒక కంపెనీ పేరుతో ఎరువుల వ్యాపారం చేశారట; ఆ కంపెనీకి మార్క్‌ఫెడ్ మేనేజరుగారు వుదారంగా, విరివిగా ఎరువులు అప్పు యిచ్చినట్లున్నారు. చివరికి వ్యాపారంలో నష్టం వచ్చిందో లేక మార్క్‌ఫెడ్ కోసం నష్టమో తెలియదుకాని ఆ రెడ్డిగారి దగ్గర తిన్నకాయ బాకీ వున్న ఆ కంపెనీపేరుతో మళ్ళీ అప్పు ఇచ్చేదానికి వీలులేకుండి కొత్త పేరుతో కొత్త కొట్టు కట్టించి దొంకతిరుగుడుమార్గంలో మార్క్‌ఫెడ్ మేనేజరుగారు ఆ కొత్త కంపెనీకి ఎరువుల సరఫరా పునరుద్ధరించారని; కాని ఆ కొత్త కంపెనీ కూడా చేతులెత్తేసిందని తెలుస్తున్నది. ఈ మేనేజరుగారు ఆ రెడ్డిగారిమధ్య స్నేహ

-కొరవ 7 వ పేజీలో

# వరికుంటపాడులో పచ్చజండా స్తంభానికి వ్రేలాడదీయబడ్డ శవం!

వింజమూరు మండలానికి చెందిన వరికుంటపాడులో ఒక దారుణ హత్య. గ్రామం సెంటర్లో తెలుగుదేశం జెండా స్తంభానికి ఒక యువకుడిశవం కట్టివేసి వుంచిందట. మృతుని గుర్తుతెలియకుండా చెక్కినట్లు వుందట.

ఇతడు ఉత్తరాదినుండి కూలీలను తరలించే మేస్త్రీ అట. అక్కడినుంచి వచ్చిన కూలీలే ఈ దురాగతానికి పాల్పడి వుంటారని అనుమానం.

## ఆత్మకూరులో చెట్టు పై శవం

ఆత్మకూరు పొలిమేరల్లోని ఒక పొలంలో, గంగిరావిచెట్టుకు వ్రేలాడుతున్న ఒక యువకుడి శవాన్ని 16 తేది పోలీసు స్వాధీనం చేసుకున్నారు.

18 తేది ఉదయమే పొలంగల్గిన రైతు శవాన్ని చూశాడట; పోలీసులకు చెప్తే అనవసరం కేసు రూపంలో తన మెడకు చుట్టుకుంటుందని భయపడి, ఎవరికి చెప్పలేదట. పోలీసుకు తెలిసి అక్కడకు పోయేటప్పటికి, శవం కుళ్ళిపోయిందట, వంటిమీద పంచెతోనే ఉరి పోసుకున్నట్లువుందట.

అతడెవరో, ఆత్మహత్యకు కారణమేమిటో తెలియదు.

## బుచ్చి సింహాల వైద్యసేవ

బుచ్చిరెడ్డిపాలెం లయన్స్‌క్లబ్ ఇటీవల మెగాగ్లాస్ ఉచితవైద్యశిబిరం నిర్వహించింది. నెల్లూరు హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. యానాది నాయుడు, డాక్టర్లు శ్రీ రఘురాములు, శ్రీ ఎం. కృష్ణారెడ్డి శ్రీ రామదాసు, శ్రీమతి గురుదేవి పాల్గొన్నారు. 210 మంది రోగులను, 296 మంది విద్యార్థులను పరీక్షించి, మందులిచ్చారు.

## జిల్లా వార్తలు

### నాయుడుపేట వైద్యశిబిరం

నాయుడుపేట సేవాసమితి ఇటీవల ఎ. ఎల్. ఎ. ఎం. స్కూలులో ఉచిత నేత్ర, చర్మవ్యాధుల శిబిరం నిర్వహించింది, 900 మంది రోగులను పరీక్షించి 110 మందికి కంటి ఆపరేషన్లు చేశారు. వీరందరికీ ఉచితంగా మందులు కూడా ఇచ్చారు.

నాయుడుపేట కమ్మ కుల సంఘం 110 మందికి కళ్ళద్దాలు బహూకరించింది.

శిబిరాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామిరెడ్డి ప్రారంభించారు. నెల్లూరు కంటి డాక్టర్లు శ్రీ కృష్ణారెడ్డి శ్రీ నరసింహం, శ్రీ తారాచంద్, శ్రీ

—కొరవ 8 వ పేజీలో




# ● అశ్రుతర్పణం

మా ఇంటి దైవం
మా కంటి దీపం

## కనుపూరు సుందరరామారెడ్డి

'85 అక్టోబరు 16 తేది స్వర్గస్తులైనారు.
ఆయన ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

తే 30-10-85 ది రేబాలలోని
మా స్వగృహమున జరుగును.

కుమారుడు : కనుపూరు మస్తాన్‌రెడ్డి
మనుమడు : కనుపూరు పదీప్‌కుమార్
రేబాల

# ఎరువుల కుంభకోణం

(1వ పేజీ కొరవ)

సన్నిహిత సంబంధాలు ఎందువల్ల తెల్సుకున్నారో ఏమోగాని. ఇప్పుడు మార్క్‌ఫెడ్ కుంభకోణం వ్యవహారమంతా ఆ రెడ్డి చుట్టునే తిరుగుతున్నది; అతని పిన్నాయనగారి అల్లుడే మేనేజింగ్ డైరెక్టరు అకస్మాత్తుగా సెలవుపై వెళ్ళడం జరిగిందని అంటారు. మార్క్‌ఫెడ్ అప్పును రాబట్టుకోడానికి ఆ రెడ్డికి సహాయం చేసే మేనేజరు ఇబ్బంది పెట్టారని ఒకవాదం. కాని ఆ రెడ్డిగారి కొత్త కంపెనీకి ఎరువులివ్వడంలో అధికార దుర్వినియోగం జరిగిందనేది విశ్వసనీయ వాదనగదా।

చిత్తూరులో ఒక సహకార సంఘం వుంది; దాని సెక్రటరీ వెంకట సుబ్బయ్యగారట; ఆయన పెద్ద వ్యాపారస్తుడుగా వున్నట్లున్నారు, ఎదురు వెంకటసుబ్బయ్య ప్రభుత్వోద్యోగిగా జీతం తీసుకుంటూ స్వయంగా ఎరువుల షాపు ఒకటి, నెల్లూరులో కాటేజీ ఒకటి ఎరువుల అంగళ్ళు పెట్టి వ్యాపారం సాగిస్తున్నారట, అంటే చిత్తూరు సొసైటీకి మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులు సరఫరా కావడం, అవన్నీ ఈ రెండు అంగళ్ళ ద్వారా అమ్మకం జరగడం సాగుతున్నదన్నమాట. ఇందులో మార్క్‌ఫెడ్ మేనేజరు సూర్యనారాయణ రెడ్డి వెంకటసుబ్బయ్యతో లాలూచీ పడి ఏదో ఈ విధంగా జరగడానికి తోడ్పడ్డారని ఆరోపణ.

ఇలానే కావలి తాలూకా అన్నవరం సొసైటీలో కూడా ఇటువంటి లాలూచీ వ్యవహారం జరిగినట్లుంది. ఈ లావాదేవీ అంతా ఆ సొసైటీ ఎక్సు ప్రెసిడెంట్ శ్రీ తమనా రెడ్డి ద్వారా జరిగినట్లుంది. ఇక్కడా పేరు సొసైటీది, వ్యాపారం సరించేది వ్యక్తులుగా వుండాలి. ఈ విధంగా ఎన్ని సొసైటీల పేరుతో, ఎంత కుంభకోణం జరిగిందో చెప్పలేము. 'మార్క్‌ఫెడ్' ఎరువులు జిల్లా మార్కెటింగ్ సొసైటీ అనుబంధసంస్థల ద్వారా కూడా జరిగివుంటుంది. దాని మంచి చెడ్డలు మనకు తెలియదు.

ఈ కుంభకోణం ఏ సంవత్సరాలకు, ఏ సీజనులకు సంబంధించిందో తెలియదు. ఈ ఖరీఫ్ సీజను, అంటే 1985 ఏప్రెల్ నుండి సెప్టెంబరు ఆఖరు వరకు అన్నికాలం ఎరువులు కలిపి 17500 టన్నులు కాటేసి అమ్మాలని లక్ష్యమట; అందులో 4700 టన్నులు అమ్మారట, 6500 టన్నులు నిల్వవున్నాయట, ఇది స్థానిక మార్క్‌ఫెడ్ వారి నుండి తెలుస్తున్న సమాచారం. మేనేజింగ్ డైరెక్టరు శ్రీమతి వసంతాదేవి సెలవుపై వెళ్ళినప్పుడు స్థానికుల కరెక్టుగా వున్నదని చెప్పడం, అందుకోసాని. లెక్కల్లో గాని వ్యత్యాసాలుంటాయని, అంత ఆగ్రిగ్రేగా అందరికీ వుంటారంగాని ఎవరనుకుంటారు?

మార్క్‌ఫెడ్ యూరియా మొదలు పి.ఎ.ఎస్. వరకు మూడు పదిహేను మొదలు 28; 28 వరకు అన్నిరకాల ఎరువులు, కాంప్లెక్సుల వ్యాపారం చేస్తుంది. ఈ కుంభకోణంలో గమనార్హమైన విషయం సొసైటీల పేరుతో దివాల లావాదేవీలేకాదు; మార్కెట్‌లో గిరాకీ వున్న ఎరువుల కంట్రోల్ ధర కంటే అధిక ధరకు అమ్మి, ఆ తేడా సైకాన్ని రామాషాల ప్రకారం దిగమింగడం అంటారు. ఆ విధంగా అందరూ కలిసి స్వాహా చేసిన మొత్తం ఎంత వుంటుందో ఎవరూ ఖచ్చితంగా అంచనా వేయలేకున్నారుగాని, అది సదిమొదలు పద్దెనిమిది లక్షలవరకు వున్నా ఆశ్చర్యం లేదంటారు.

మార్క్‌ఫెడ్ వర్గాలు, వారిని సమర్థించేవారు కాని చెప్తున్న ఒకవాదం. వర్షాభావంవల్ల ఈ సంవత్సరం జిల్లాలో ఎరువుల అమ్మకం తగ్గిపోయిందని, ఒక్క మూడు పదిహేను తప్ప తక్కిన అన్ని ఎరువులు కంట్రోలు ధరకంటే తక్కువకు అమ్ముతున్నారని, అటువంటప్పుడు ఎక్కువ ధరలకు అమ్మి లక్షలు దోచుకున్నారనడం న్యాయం కాదని అంటారు. ఇప్పుడు ఎరువుల గిరాకీ తక్కువగా వుండడం, ధరలు కూడా తక్కువగా వుండడం నిజమే, కాని ఈ ఎరువుల సీజను పేరే ఎవరికి తెలుసు? అవి గిరాకీ వున్న ఇయట జిల్లాలకు దొంగతనంగా పోలేదని ఏమిటి నమ్మకం? ఎప్పుడైతే ఎరువుల సంవత్సరంలో మార్క్‌ఫెడ్ అక్రమ పద్ధతులను, లాలూచీ విధానాలను అనుసరించిందో, ఇక ఏ అక్రమం చేసిందన్నా త్రోసివేయలేము, ఎం. డి. గారి విచారణ వల్ల దైతేగాని వాస్తవాలన్నీ పూర్తిగా తెలియవు.

—మా. ప్ర. వి.

(మొదటి పేజీ కొరవ)

లను, గతమార్చిలో జిల్లాల్లో సంపాదించే ఎమ్మెల్యేలను ఆకర్షిస్తూంది. నాసం వెంకటేశ్వరరావుతో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకుంటున్నారు. అయనకూడా వారిని ప్రోత్సహిస్తున్నట్లు కన్పిస్తుంది. ప్రస్తుతం ఎమ్మెల్యేలలోని అసంతృప్తి వాదులకూడా ఆయన ఆశ్రయం కోరుతున్నారు.

దీనికితోడు, వెంకటేశ్వరరావు ఇటీవల బహిరంగంగానే మామగారిపట్ల అసంతృప్తి, వారిపై ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తుండడంతో, పరిస్థితులు విషమరూపం ధరిస్తున్నాయని పరిశీలకులు భయపడుతున్నారు.

అయితే ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కాని వెంకటేశ్వరరావు పక్షీయులమని బయటకు చెప్పుకోవటానికి సాహసం చేయలేకపోతున్నారు. పీ. ఉపేంద్రతో సహా అసంతృప్తవాదులందరూ జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా, నిశితంగా పరిశీలిస్తున్నట్లు కన్పిస్తూంది. అవసరమనుకుంటే ఎన్. టి. ఆర్. నాయకత్వానికి ప్రాధాన్యం యిస్తారోనన్న సందేహం ఈ కలవరాయింపుకు కారణం కావచ్చు.

ఎన్నికల సంతృప్తితో, ఈమధ్య చంద్రబాబునాయుడు తన ఖుద్దుకోపనును పులిహో ఇనియమింపచేయడం అగ్గిలో ఆజ్యంపోసినట్లయింది. మామగారు తన కంటే, బాబుకే ఎక్కువ విలువనిస్తున్నారన్న ఆలోచనాసం బలపడడంతో, వెంకటేశ్వరరావు అసంతృప్తి, ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేకపోతున్నారంటారు.

అయితే ఆయన ఇప్పుడు ఎన్టీఆర్ అధికారాన్ని సవాల్ చేసే స్థితిలో లేరు; అంత బలమూలేదు; అటువంటి ఆలోచనైనా వుందా అన్నదికూడా సందేహమే।

వెంకటేశ్వరరావు అలక, ఆగ్రహం వల్ల వెంటనే ఎవరికీ ఏ ప్రమాదం లేనప్పటికీ, రానున్న కాలంలో రాష్ట్ర రాజకీయాలు వీటివల్ల ప్రభావితం కాకుండా వుంటాయని ఎవరికీ చెప్పలేరు. ఆ పరిణామాలెట్లా వుంటాయన్నది ఇప్పుడే చెప్పలేము.

—

(6వ పేజీ కొరవ)

శ్రీ ...గోక్ అనే మనుమడు, వారికి మా సానుభూతి.

## నీటిమట్టం

| | |
|---|---|
| కలిగిరి రిజర్వాయరు | ...432 అ. |
| సర్వేపల్లి ,, | 4.0 అ. |
| నెల్లూరు చెరువు | 10.8 అ. |

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | (9671) | 1750-00 |
| ,, | (9674) | 1880-00 |
| 2508 | | 1480-00 |
| ఐ. ఆర్. 20 | | 1400-00 |
| ఐ. ఆర్. 50 | | 1800-00 |


మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూప్రింట్‌లు, వగైరాలను మీరు ఇచ్చినవెంటనే మా ఆటో జెరాక్సునందు నిమిషానికి 30 కాపీలు తీసి ఇవ్వబడును

ఆటో జెరాక్స్

రాధాథియేటరు ఎదురు, నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649


## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | 40-00 |
| ఆరునెలలకు ,, | 20-00 |


# శ్రద్ధాంజలి



పూజనీయులైన మా తండ్రి

## ఆల్తూరు సుబ్బారెడ్డిగారు

స్వర్గస్తులై సంవత్సరం నిండింది.

## ప్రథమ వర్ధంతి

26-10-85 తేది నద్యాల తాలూకా బాబానగర్‌లో మా స్వగృహమున జరుగును. వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి

అల్తూరు కోటారెడ్డి - శ్రీనివాసులురెడ్డి - పట్టాభిరామరెడ్డి - జనార్ధనరెడ్డి - చంద్రశేఖరరెడ్డి

## పినాకినీతీరం

(2వ పేజీ కొరవ)

కలో అద్భుతంగా ఎవరు చెప్పగలరు? అందువల్లనే ఎవరు ఎటు మొగ్గినా ఎవరి నైపునుండి ఎంత ఒత్తిడి వచ్చినా జనార్ధనరెడ్డిని అనుసరించేవారు పంతొమ్మిది- ఇరవైమంది వుంటవచ్చునని విన్తుంది, నా అంచనా కరెక్టు అని నేను బల్లగుద్ది చెప్పలేను. సి.పి.సి. అధ్యక్షుడు శ్రీ వెంగళరావు నేమకపాటలో పంతకం పెట్టివుంటారేమోకాని, చూసివుంటే ఇంత అనిర్దేయులుంటే వారికాను 'ఓకే' చేసి వుండేవారా అని ఒక చిన్న సందేహం.

రెండవ పెద్ద భాగస్తుడు అధ్యక్షుడైన కె. వి. సుబ్బారెడ్డి గారుగానే కనబడుతారు; దాదాపు డజనుమంది ఆయన వ్యక్తిగత మనుషులు; ఇహాలా వీరందరూ సింహపురి నగరవాసులుగానే వుంటవచ్చు. కార్యవర్గ నిర్మాణంలో సుబ్బారెడ్డిగారు పడిన శ్రమకు తుమాత్రం భాగం పెద్ద వర్తి వంపేమీకాదు. అసలు తనను జనార్ధనరెడ్డి నుంచి వేరుచేయడాన్ని సుబ్బారెడ్డిగారు వొప్పుకోకుంటే చెలవకేసుకోవలసి వస్తుందనుకోండి.

కానవ పదుగుల ముగ్గురికీ తగు పాళ్ళలో భాగస్వామ్యం లభించినట్లే వుంది; ఎవరికి ఎంతమంది అని విలేని అడిగితే నేను సమాధానం చెప్పేస్థితిలో లేను. ప్లస్ ఎల్లి పిరి మోహనరావైతే మూడు, మైనస్ అయితే రెండుస్థానాలు పెళ్ళకూరుకు ముట్టాయి; 'మాణి' క్రింద తామా అక్వేపితుడైతే మూడు లభించి నట్లు లెక్క. ఇంతకూ అధ్యక్షవర్గంలో కీలకపాత్ర వహించిన వంటినరెడ్డిగారికి ఎన్ని స్థానాలిచ్చినారు? తెలిసిన్నా తెలియడంలేదు ముగ్గురు ఎం. ఎల్. ఎ. లలో "పీను బెబ్బెబ్బె. పీ యబ్బకు బెబ్బెబ్బె" సామెతవంటివారు ఒకరున్నా తనుకోండి; కక్షిన అద్దరి వంగతీక వారిద్దరూ వంటినరెడ్డిగారి వనుకరిస్తారను కుంటే, ఆయన మూడవ పెద్ద భాగస్తు డవుతారు.


ఇక ప్రాంతాలవారీగా చూస్తే జిల్లా కేంద్రమేకాదు, అధ్యక్షుని స్వస్థానమైన నెల్లూరు "లయన్స్ షేర్" పొందిందనే చెప్పాలి. మూడవ వంతు మంది సభ్యులు నెల్లూరీయులు; కావలి స్థానం ఏ ప్రాంతానిదో చెప్పలేను. ... ముగ్గురికి అవకాశం కల్పించబడడం; అందులో ఇద్దరు అధ్యక్షుని కోటాలోనివారిగా వుండడం విశేషం స్థూలంగా ఇదంతా జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ స్వరూప స్వభావం.

అర్హతలు, అనర్హతల ... వటతం; వెంగళరావుగారి క్లాస్‌మేట్ రామారావుగారి ... పునః కాంగ్రెస్ హస్తగతమయ్యే అవకాశముంటేకప్పు, ప్రస్తుతానికి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి పెద్దప్రతినిధి ఏముంది? అయినా కోశాధికారిత్వం శ్రీ కె. కె. రెడ్డికి లభించడం, మనేకమంది మనెవరికి అతకకలేదేమోననిపిస్తుంది. అంతకూ కాంగ్రెస్ కోశానికి ఆయన అరిజారో, లేక ఆయన కోశానికి జాం, ... ఆరంభంనుండి ఈ ప్రాధాన్యంలో ఒకదు పెద్దవాడైన ఓబేర్లి పెద్దరికం పెరుగుతున్నదా? ప్రహ్మాండమైన అనేవిలినికూడా ఆయన అంతకలించు కోవాల్నా? కార్యవర్గంలో అరుంధతీయులకు ప్రాతినిధ్యం తక్కువని ఒకరు వ్యాఖ్యానించారు; ఓబేపల్లి బదులు ఆ స్థానాన్ని దురదృష్టశాలుడైన విద్యార్థి నాయకుడు సమరశీల యువకుడు అయిన శ్రీ మేరిగ రామకృష్ణయ్యకు ఇచ్చివుండ కూడదా? వెంకటరత్నంనాయుడుగారికి కూడా రామకృష్ణయ్య తలంపుకురాలేదా?

పరిధాన కార్యదర్శులుగా ఆరుగురు పేర్చొన్నారు; అందులో ప్రధానులెవరు? మొదటి పేరువారేనా? వ్యక్తిగత అభిమానాలుండవచ్చు; సన్మానాలివ్వవచ్చు—పొందవచ్చు కాని, 'కాంగ్రెస్ కల్చర్' అనే దానికికూడా కొన్ని విలువిన్యతం వుండి తీరాలి వుంటుంది. అలంకారానికి తప్ప ఆర్గనైజింగ్ కార్యదర్శులెందుకు?

కాంగ్రెస్ భవన నిర్మాణపద్ధతేకాక క్రమశిక్షణ శ్రీ పద్మనాభరెడ్డికే; ఆ విషయంలో ఆయనకు కాంగ్రెస్ రుణపడి వుంది, ఆ రుణాన్ని తీర్చుకోడానికా గొప్పదైన ఈ కార్యవర్గ సభ్యత్వమనా? దీనివల్ల పద్మనాభరెడ్డికి ప్రయోజనం లేక పోయినా, ఆయన రాకవల్ల కాంగ్రెస్‌కు ఎంతైనా ప్రయోజనముంటుందనుకోండి.

ఈ విషయంలో వ్రాత ఎంత పొడిగించుకుంటూపోతే చీవాట్లు అంత ఎక్కువగా కొనితెచ్చుకోవడమవుతుంది. "ఇక మీకు సెలవ్".




## శ్రీవారు

(11వ పేజీ కొరవ)

పులకు ఒక అర్థం ఉండాలి. అదీ ప్రేమికులైన భార్యాభర్తలు విడిపోవడానికి బలవత్తరమైన కారణం కావాలి, అవేవీ వుండవు. కానీ వాళ్ళు విడిపోతారు. మాటమాటా అపనమ్మకంగా పెంచుకుంటారు. వాళ్ళ ప్రేమలో, సంభాషణల్లో, వాళ్ళుచేస్తున్న సంసారంలో అన్నింటిలో కృత్రిమత్వమే కానవస్తుంది. ఈ సినిమాలో లాగా భార్యాభర్తలు చిన్న విషయానికే వేరైపోతే ఈపాటికి వైవాహిక వ్యవస్థే విచ్ఛిన్నమైపోయేది మన సమాజంలో. ఎంత సినిమా అయినా ముఖ్యమైన సంఘటనల్లో వాస్తవికత లోపిస్తే ఎంత వికారంగా వుంటుందో నిదర్శనానికిదొక ఉదాహరణ. అవాస్తవికతకు ప్రతీక, అసంబద్ధతకు పతాక.

గాయత్రి, బాలు ప్రేమజంట, యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనకు గాయత్రిని బాధ్యురాలిని చేసి, మూర్ఖంగా ఆమెను తిట్టి, కొట్టి వేరు కావాలని కోరుకొని వేరవుతాడు బాలు, చివర్లో అమ్మానాన్నలను కలుపుతాడు నాని. ఇంతేకథ.

గాయత్రికి ఏమాత్రం తెలియని స్థితిలో, కేవలం అనుకోని పరిణామం వల్ల బాలు తండ్రి మరణిస్తాడు. సినిమాలో చూపించిన ప్రకారం గాయత్రి తప్పు ఎక్కడా కన్పించదు. కాని ప్రతీ ఆమెదే తప్పని బాలు చెప్తుంటే, దర్శకుడు చెప్పిస్తుంటే మనకు నవ్వొస్తుంది. దీనికోసం ఒకసినిమా తియ్యాలా అని పిస్తుంది.

ఇందులో ఎవ్వరికీ నటించాల్సిన పాత్రలు లేవు. అందుకే శోభన్‌బాబు విజయశాంతి, చంద్రమోహన్, తులసి, గొల్లపూడి ఎవరూ నటించలేదు. మాస్టర్ అర్జున్ చక్కని అభినయాన్ని చూపి సమర్థుడనిపించుకున్నాడు. గొల్లపూడి మాటలు పేలవంగావున్నాయి, పాటలు మాత్రం బాగున్నాయి.

ఆనందించడానికి, అర్థవంతమైన సందేశం అందించడానికి రెండింటికీకాని ఇటువంటి చిత్రాలు ప్రేక్షకుల కాలాన్ని వృథాచేస్తున్నాయి.

——

[illegible] రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | 40-00 |
| ఆరునెలలకు ,, | 20-00 |

# నడుస్తున్న చరిత్రకు నిలువుటద్దం

# ప్రతిఘటన

రాజకీయాలు, నాయకులపై తెలుగులో చిత్రాలు రాకపోలేదు. కేవలం వ్యంగ్య ప్రధానమైన చిత్రాలు వచ్చాయి; పెత్తందార్ల దౌర్జన్యాలను చిత్రీకరించేవి వచ్చాయి, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ప్రబోధించేవి వచ్చాయి; విప్లవాలను ప్రోత్సహించేవి వచ్చాయి; కడకి రాజకీయ సంఘటనలను కూడా ఒక ఫార్ములాగా మార్చి డబ్బు చేసుకోవడానికి యత్నించిన చిత్రాలూ వచ్చాయి.

అయితే 'ప్రతిఘటన' మాత్రం వీటికి పూర్తిగా భిన్నమైనది. పోలికే లేనిది. సాహిత్యం ప్రధానంగా చాలా తేలికైన అంశాన్ని తీసుకొని, చిత్రానికి జనాలను ఆకర్షించే రామోజీరావు తన సొంతంగా ఒక విస్ఫోటనం చిత్రమే, ఇది సినిమాగా ఆకట్టుకోవడమే విశేషం.

అల్లరి ప్రతిపక్ష సమేతాశ్రమ అర్థం కాకపోయే సిద్ధాంతం, రాద్ధాంతాలు మనకు లేదు; పత్రికలు పట్టి పట్టి అవి ప్రెరికేకలు వేసి, ఎత్తైన గోడలు చూసి ప్రేక్షకులను మతిపోగొట్టే 'మా ఇజం' మాయల్లో లేదు; నడుస్తున్న చరిత్రకు అది నిలువుటద్దం! కళ్ళముందు జరుగుతున్న సంఘటనలను కళ్ళకు కట్టినట్టు చూపే అవకాశం కల్పించే ప్రతిబింబం.

కాళీ ఒక రౌడీ; సినిమా టిక్కెట్ల బ్లాకులో అమ్మకంతో జీవితం ప్రారంభించి రౌడీగా పరిణతి చెంది, గూండా నాయకుడిగా సామ్రాజ్యం విస్తరించుకుని, హత్యలు, మానభంగాలు చేయించడంలో ఆరితేరి, ఇవన్నీ అక్కడ రాజకీయ పరపతి సంపాదించిన ఒక దుర్మార్గుడు; దుష్టుడు రాజకీయ పరపతి అందుకోవడానికి అతడికి కొంత సమయం పట్టినా ఆ నగరంలో రాజకీయాలను శాసించే స్థాయికి అతడికి. నాయకుల అండ, అనుచరుల అత్యుత్సాహం; పోలీసు అండ కూడా దార్లు, అతడిపేరు చూసికూడా జడుసుకునే పిల్లలు, ప్రజలు.

అటువంటి రౌడీ రాజాను ప్రతిఘటించలేని సాధారణ ప్రజానీకంలో ఉంటుంది. కాలేజి లెక్చరర్ ఝాన్సీ. ఝాన్సీరాణి కున్నంత ఆవేశం, ఉద్రేకం, తెగువ, తెలివి, వివేకం, వివేచన ఉన్న ఆమె, నగరానికి ప్రతీకాత్మకంగా నకర్పండీగా వున్నా గుండెన్ని లొంగినట్లు నటించి, ఆ రౌడీని ఎదుర్కొంటుంది. సాహసము, ధైర్యము, అహింసాత్మక ప్రతిఘటన చేయలేని పనిని చేసిచూపిస్తుంది. ఆ నగరంలో పలుచోట్ల యువకుల కళ్ళు తెరిపిస్తుంది.

## చిత్రసమీక్ష

సినిమాగా మలచడంకోసం కొంత అతిశయోక్తులు జొప్పించినా 'కాళీ' వంటి రౌడీలు లేని నగరాలేవీ లేవిప్పుడు. హైదరాబాదులో, విజయవాడలో, అటు ఢిల్లీలోనూ ఇటువంటి రౌడీలు అసంఖ్యాకంగా తిరుగుతున్నారు.

'కాళీ' చిత్రంలో హాయిగా గడపడానికి, అకారణ సామాన్యప్రజలపై దౌర్జన్యం ద్వారా తీర్చుకోడానికి అంగ వాటు ఎదిరించి తీసు ... లా ఎదుగలిగిన దుర్మార్గం ఏ దృశ్యం లేకుండా ఉన్నారు. మనకు తెలిసినంతా ఝాన్సీవంటి తెగింపుకలిగిన యువతీ యువకులే; భయానికి బానిసలైపోయిన యువతరం మానసికంలో అంతటి ఆవేశాన్ని నింపగల వీరనారీమణులే మనకు లేరు.

కాళీవంటి రౌడీలచేతుల్లో కొత్తల్లా మారి సమాజానికి హానిచేసే పలువురు పెద్దమనుషులను కూడా దర్శకుడు కృష్ణ నిస్సంకోచంగా ఎత్తిచూపారు. ఎం.ఎల్.ఏ.లు, లాయర్లు, విద్యార్థులు, పోలీసు అధికార్లు, వ్యాపారులు, ప్రిన్సిపల్‌లు, న్యాయమూర్తులు కూడా కాళీ వంటి సాధారణ రౌడీకి భయపడి, మానసిక దౌర్బల్యంతో తమ కళ్ళెదుట జరిగే అకృత్యాలను సహించడమే కాక, తమ కర్తవ్యాలు లేవన్నట్లు తప్పించుకుపోవడాన్ని దర్శకుడు నిశితంగా విమర్శించారు.

ఈ చిత్రకథ మామూలు వర్గానికి చెందిన మేధావి ఉద్రిక్తచలనచిత్రం లేదు; మన కళ్ళెదుట కొట్లాడుతున్నదివారే; రామోజీరావు పత్రికా సంస్థ అధిపతి అయినందువల్ల కాబోలు, పాత్రికేయులను వదలిపెట్టలేదు దర్శకుడు. నేటి వర్తమాన సమాజంలో పాత్రికేయ రంగం బాధ్యతాయుతంగా వ్యవహరించనందువల్లనే పలు అకృత్యాలు, పలువురు దుష్టులు దర్జాగా చెలరేగగలుగుతున్నారన్న అతిశయోక్తి కాదు. పాత్రికేయులను మరింత పదునైన మాటలతో చురకలంటించి వుంటే బాగుండేది!

ఈ చిత్రంలో ప్రధానపాత్రలు కాళీ, ఝాన్సీలే; దర్శకుడు ఎక్కువ శ్రద్ధ తీసుకున్న, వాటిలో అతిశయం పాలు కొంచెం ఎక్కువగానే పడింది, కాళీవంటి

—కొనసా 8 వ పేజీలో



'ఏలిపియవ్వనం'లో అనితారెడ్డి, జీవిత

## కాపీ కొట్టను కూడా చేతకాని చెత్తచిత్రం

పరభాషా చిత్రాల్ని కాపీకొట్టి తమ స్వంతకథగా చెప్పుకొనే హీనస్థితికి దిగజారిపోయారు మన సినీ రచయితలు. అటువంటి అధమాధమ స్థాయిని సూచిస్తూ, సిగ్గు తరచయితల భావదారిద్ర్యాన్ని, తస్కరణ యత్నాన్ని వటిలపరుస్తూ విడుదలైన పరాక చిత్రం వి. భాస్కరరావు దర్శకత్వంలో వెలువడిన 'శ్రీవారు'.

'మాసూమ్' హిందీ చిత్రం తెలుగులో ఇలా - ప్రియురాలైంది, ఈ సినిమాను

## శ్రీవారు

... వస్తూ వచ్చి కొన్నాళ్ళ విడుదలైంది. మళ్ళీ అదే ఇతివృత్తంతో, కొన్ని పన్ని తెలుగులో త్రిప్పికొట్టి శ్రీవారు

సి. నారాయణరావు

అయింది.

భార్యాభర్తల మధ్య సంఘర్షణ - పట్టిం

—కొనసా 10 వ పేజీలో

25th ANNIVERSARY

As part of Kelvinator's celebrations, a limited quantity of

Kelvinator

REFRIGERATORS

are available at a very

SPECIAL DISCOUNT





Stockists:

Sainathan & Co.,

TRUNK ROAD - NELLORE

Phone 5078, 4212

లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ





లైఫ్‌బాయ్ అంటేనే ఆరోగ్యం. రోజంతా పనితో పోరాడి అలసినప్పుడు, మీరు ఉత్సాహంగా ఆట ఆడినప్పుడు లైఫ్‌బాయ్‌తో స్నానాన్ని మించినది లేదు. మీ అలసటను పోగొట్టి హాయిగా తాజాగా ఆరోగ్యంగా ఉన్న అనుభూతిని యిస్తుంది.

లైఫ్‌బాయ్

మురికిలోని క్రిములను వదలగొడుతుంది

మా వంశదీపం, మా అభివృద్ధి కారకుడు

మమ్ము తన మమతానురాగాలతో మలచిన

జననం
**1901**



మరణం
**1985**

# దామవరపు రంగారెడ్డిగారు

పొట్టెంపాడు

**20-10-85** తేది ఆదివారం మమ్ము దుఃఖసాగరమున ముంచి
దివికేగినారు. వారి ఆత్మకు దైవసాన్నిధ్యంలో
చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి

# ఉత్తరక్రియలు

**6-11-85** తేది బుధవారం శిలాప్రతిష్ఠ
**7-11-85** తేది గురువారం శిలోద్వాసన
పొట్టెంపాడులో మా స్వగృహమున జరుగును.

భార్య : కనకమ్మ. కుమారులు, కోడళ్ళు : దామవరపు శ్రీనివాసులురెడ్డి-కామాక్షమ్మ
" రఘునాథరెడ్డి-శకుంతల
" అశోక్‌కుమార్ రెడ్డి-గిరిజ
మనుమలు, మనుమరాండ్రు మరియు బంధుమిత్రులు

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)